16 పేజీలు అణా: సం॥ చందా రు 4: R. No. M. 3152.

# జమీన్ రైతు

పల్లెటూళ్ళకు వార్తల నందించే జాతీయ వార పత్రిక.

—సంపాదకుడు : నెల్లూరు వెంకటా్రామానాయుడు.

సంపుటం 11 | శుక్రవారము : నెల్లూరు : 8—3—40. | సంచిక 10

# అంతర్జాతీయరంగం

## అమెరికా రాయబారికి హిట్లరు జవాబు:

తిరిగి శాంతిపరిస్థితులు ఏర్పడేటందుకు అమెరికను రాయబారి యగు సమ్నరు వెల్సుగారికి హిట్లరు కొన్ని షరతులను సూచించినాడు.

మొదటిది మధ్యయూరపు. అనగా ఆస్ట్రియా హంగరీ, రుమేనియా దేశములందు మన్రో (వాట ష్య) సిద్ధాంతము వర్తింపవలెను.

రెండవది; పోలండుపైని అధికారమును వదులు కొన వీలులేదు.

మూడవది: జెకోస్లవేకియా, మొరేవియా ప్రాంతములు జర్మనీ రాజ్యమునకు చెందినట్లుగానే భావించవలెను.

నాల్గవది: మాల్టా; జిబ్రాల్టరు, సింగపూరు లందు బ్రిటీషువారియొక్క నావికోపడి నావికా విధానం అంతరించవలెను.

అయిదు: జర్మనీయొక్క వలసలు తిరిగి జర్మనీకే చెందిపోవలెను.

మరొకసారి అమెరికను రాయబారి ఒకరు బెర్లిను నగరం వదలు చేయవలయుననికూడ హిట్లరు వెల్సుగారికి చెప్పినాడట.

అనగా గత యూరపు మహాసంగ్రామానికి పూర్వం వుండిన యూరపు రాజకీయపటాన్ని పునఃప్రతిష్ట చేయవలెనని హిట్లరు సంకల్పం.

కెయిజరు చక్రవర్తి లేని లోపాన్ని జర్మనీ రాజ్యాధికారానికి హిట్లరు సంపూర్ణంగా పూర్తి చేసినాడు. పక్కా సామ్రాజ్యవాద భాషలో జవాబు చెప్పినాడు.

★

ఇందుపై ఆమెరికా రాయబారి తన అభిప్రాయాన్ని ప్రకటించలేదు. ఆమెరికా అధ్యక్షుడు, ఇటీవల సుప్రసిద్ధ ఆంగ్లరచయిత H. G. వెల్సు గారు ప్రతిపాదించిన మానవ ధర్మసూత్ర ప్రకటనను ఆమోదించెదరా అనేది ప్రశ్న. శాంతికి నిజమైనమార్గం ఆత్రోవనే వున్నది.

మిత్రమండలి సభ్యులు, హిట్లరు పరస్పరం సామ్రాజ్యవాద భాషలో మాట్లాడే భాషణ పద్ధతిలో శాంతి కుదురనే కుదురదు. సంపూర్ణమగు ప్రజాసత్వ సిద్ధాంతానికి ఆమెరికా అంగీకారమిచ్చి సోవియటు యూనియనుతో సంప్రతించి పిమ్మట యిరువురు కలసి, బ్రిటను, ఫ్రాంసు, జర్మనీలమీద వత్తిడి చేస్తేనే తప్ప గత్యంతరం లేదు.

★

ఫిన్లండు రంగంపై తెరవాలిపోయినదని చెప్ప వచ్చు. మిత్రమండలివారు సోవియటు యూనియన్‌పై తిరగబడుటకు ఫిన్లండును ఆధారం చేసుకునేందుకు ప్రయత్నంచేసినారు. ఆమెరికా ప్రభుత్వంయొక్క నైతిక సహాయసంపత్తిని గూడ వారు పొందగలిగినారు.

పెద్ద మోసమాటమున ఇంగ్లీషు యుద్ధవార్తలు కల్పించినవి. స్వీడను ప్రభుత్వం తోడ్పడియుంటే, ఆంగ్ల ఫ్రెంచి ప్రభుత్వాలాశయములు నెరవేరియుండేవేమో, కొంతవరకైనా. కాని స్వీడను ప్రధాని పెద్దబండ పడవేసినాడు. విదేశ సైన్యాలు, వాలంటీర్లు తమ రాజ్యాన్ని రహదారిగా చేసికొని ఫిన్లాండుకు పోవీలులేదన్నాడు.

స్కాండినేవియా ప్రభుత్వములన్నియు కలసి ఫిన్లాండుకు, రష్యాకు గౌరవప్రదమైన శాంతి చేకూర్చుటకు సకలవిధాల ప్రయత్నించుటే తమ ఆశయమని ప్రకటించినారు.

★

ఆంగ్లపాలక వర్గంలోని కొందరు ఫిన్లండుకు ఆంగ్లప్రభుత్వం సంపూర్ణ సహాయంచేసి, ఫిన్లండును మహాసంగ్రామ సమయ్యంగా మార్చవేయవలెనని గొప్పపట్టుదల గల్గినవారున్నారు. అందు మాజీ యుద్ధమంత్రి హూరు బెలీషా గారొకరు. హిందూ పత్రికలో నేటికి వారి వ్యాసములు రెండు ప్రకటింపబడినవి. వారి అభిప్రాయంలో హిట్లరిజాన్ని నాశనం చేయడానికి సోవియటు శవాన్ని జర్మనీకి కన్నుకలపవలెనంటే, నాగరికత కోసం పోరాడే ఫిన్లండును విడనాడక మిత్రమండలివారు కృషి సల్పవలెను.

★

మరొకమాట చెప్పినాడు. అతి గమనించదగిన విషయం. కత్తులు, కటార్లగావు, కలంపోటు యుద్ధసమయంలో వాడికత్తులకన్న వాడికత్తిగనక ప్రచారం - యుద్ధాశయాలను గురించి యుద్ధపు నడకను గురించి - విరివిగా మిత్రమండలివారు సాగించవలెనని బెలీషాగారి వాదం.

అనగా 'బోల్షివిక సామ్రాజ్యము' 'కమ్యూనిష్టు హంతకులు' అను శీర్షికలతో ఆంగ్ల ఫ్రెంచి పాలకవర్గ పత్రికా రాజములు నిండిపోవలె. 'ఫిన్నిష్ స్వాతంత్ర్యరక్షణ', 'ఫిన్నిష్ ధైర్యసాహసములు'- ఇంకా- 'మిత్రమండలివారి ధర్మకాంక్ష,' 'ప్రజాసత్వ సంరక్షణ' అనుశీర్షికలు.

★

ఆంగ్ల, ఫ్రెంచి పాలకవర్గాలలో కొందరు ప్రధానులకు, ప్రస్తుత యుద్ధమును జర్మనీపైనుండి సోవియటు యూనియన్ మీదకు త్రిప్పవలెననే సంకల్పం యిప్పటికీవున్నట్లే వున్నది. త్రిప్పగలమనే విశ్వాసంగూడ వున్నది.

హిట్లరును యుద్ధానికి పూర్వం, ఆంగ్లప్రభుత్వంవారు అనేక విషయములందు లొంగిపోయినారు. పైగా బ్రిటీషు వర్తకబోర్డు అధ్యక్షుని పంపి, నుకెనరకుల రవాణా జర్మనీకి గలిగే సదుపాయాలను, జర్మనీ ఆర్థికంగా బలవత్తరమయ్యేటందుకు బ్రిటీషుబ్యాంకులు అప్పులిచ్చు సదుపాయములను, గురించి సమాధానపు సంప్రతింపులు జరిపినారు.

అయినప్పటికీ హిట్లరుతృప్తి చెందక, పక్కలో కాలుచేసి, దూరదృష్టిలేమి, రష్యాతో ఒడంబడిక చేసుకుని కయ్యమునకు కాలుదువ్వినాడు. నిజానికి హిట్లరుకోరిక కోర్కెలు యుద్ధానంతరం గెలుపొందినా సిద్ధించుతవని నమ్మకంలేదు.

అయినా, ఇప్పుడే మళ్లీ అంతర్యుద్ధకొట్టే టేలాగా? జర్మనుప్రజలకు మాత్రం పిమురు, చీకాకు ఆసేదిరా కేరా'దా?

రష్యాలో పాత్ర యుద్ధానంతరం ప్రమాదకరంగా పరిణమించే పరిస్థితులుండే కనుపించును స్థితి. రష్యా సరిహద్దులు విశాలంగా వున్నవి. ప్రపంచపు దృష్టినంతటిని విచిత్రంగా రష్యా ఆకర్షించి వేసింది. బాల్టికురాజ్య సరిహద్దులందు, బాల్టికురాజ్యములందు, పెర్షియా సరిహద్దులందు బట్టమైన బంకోబస్తులుజరుగుతున్నవి. ఇంతబలం, ఏనుగుబలం సంపాదించుకుంటున్న రష్యా, జర్మనీనే అంటిపెట్టుకొని వుండవలసిన అవసరం ఏం వస్తుంది?

★

జర్మనీ మొండికి విసిగిపోయి, మిత్రమండలి వారు రష్యాతో కన్ను గీటితే పరిస్థితులు తారుమారు కావా?

★

ఎట్లాగనా మళ్లీ వర్సేల్సుసంధి యుద్ధానంతరం రాదు. అది హిట్లరిజంవల్ల గలిగిన చక్రవర్తిత్వక మగు సంఘటన. హిట్లరు తనపాత్రను తాను నిర్వహించినాడు. జర్మనీజాతి సగర్వంగా తలయెత్తుకొని నడుస్తున్నది. హిట్లరు వున్నా, పోయినా జర్మనుజాతికిక ఫరవాలేదు. ప్రపంచం కండ్లు విప్పింది.

జర్మనుజాతికిక ముందున్నది మొత్తంమీద మంచికాలమే.

★

ఈమాట విన్నారా?

ఆస్ట్రియను ప్రభువు అమెరికాలో రాజ్యాంగశాస్త్రపరిశోధనలో మునిగియున్నాడట. అయితే గియితే, జర్మనీ యుద్ధంలో ఓడిపోతే ఆస్ట్రియా మళ్లీ స్వాతంత్ర్యం పొందితే అప్పటికి ప్రభుత్వ నిర్మాణంచేసేందుకు యిప్పటినుంచే ఆ ప్రభువు శ్రమపడుచున్నాడు.

కాని తీరా ఆరోజు వచ్చేటప్పటికి ఆస్ట్రియా రిపబ్లిక్కు అయితే, మన ప్రభువుగారిస్థానం అమెరికా పరిశోధనాగారంలోనే వుండిపోటం లేమో?

★

అందుకని ఇంకో పని చేయకూడదూ? పోలండు, జెకోస్లవేకియాలు నెందుకు అనుసరించకూడదు? పోలీషు ప్రభుత్వం కేంద్రం ఇంగ్లండులోనే ఏర్పాటై వున్నదికదా! చెకొస్లోవేకియా ఈమధ్య అక్కడనే సమావేశమైంది! అల్లాగే చెక్కులనాయకుడైన డాక్టరు బీన్సుగారు గతయుద్ధానికి ముందువలె చెక్కు ప్రభుత్వస్థాపన ఇంగ్లండులోనే చేసి, ఆ నిర్వాసిత మిత్రమండలికి తోడ్పడుతూ వున్నాడు.

అల్లాగే వారు యూరప్పులో చేసిన పని, మన ప్రభువు అమెరికాలో చేసేందుకు అడ్డమేమైన వున్నదా?

# శ్రీ కురుకూరి సుబ్బారావుగారి అధ్వర్యమున

* * తయారగుచున్నది! * *

ఆమె ప్రేమామృతానికి విషజ్వాలలు విఱిగిపోతాయి!
ఆమె దయార్ద్రహృదయానికి కఠినశిలలు కరిగిపోతాయి!




ఆమె శక్తిస్వరూపానికి ప్రపంచాలు భస్మమౌతాయి!
ఆమె మాతృదేవత....మారణదేవతగూడా.

ఆ సమగ్రస్వరూపమే- భవానివారి **చండిక!**

తారాగణం: శ్రీకన్నాంబ, లలితాదేవి, గగ్గయ్య, రాఘవాచారి, చంద్రమౌళి, ఆరణి, వై. రాజు మొదలగువారు.

ప్రొడ్యూసర్సు:
**భవానీ పిక్చర్స్, బెజవాడ,**
క్యాంపు:- నం. 5. డాక్టరు నాయరురోడ్, నుంగంబాకం మద్రాసు.

డిస్ట్రిబ్యూటర్సు:
**సరస్వతీ టాకీస్ లిమిటెడ్,**
బెజవాడ.

---

## భారత మహమ్మదీయులకు హెచ్చరిక.

### మౌలానా అజదుసోభానీగారి అనుభవములు.

గత ఆగష్టులో దేశం బయలుదేరి, ఈజిప్టు, సిరియా, పాలస్తీనా, ... మున్నగు ముస్లిం దేశములందు పర్యటనం గావించి మౌలానా అజదుసోభానీగారు తిరిగి దేశానికి వచ్చారు. ముస్లింలీగు నాయకులతో వీరొకరు. కలసి మద్యమ స్థాపకులు.

ఆ దేశములందు వీరు అడిగిన ప్రశ్నలకు ఇండియా ఇంకా స్వతంత్రంగా లేనందువల్ల 8 కోట్లమంది ముస్లిములు అందుకై పోరాడి జయంపొందలేరా!

పాకిస్తాను ఉద్యమం- అనగా సర్వ ముస్లిం దేశీయుల ప్రభుత్వ కలయిక వారికి ఇష్టపడలేదు. ముస్లిములైనంత మాత్రమున భారత ముస్లిములు వారిదృష్టి నాకర్షించలేరు. స్వాతంత్ర్య భారతవాసులే వారి మన్ననకు పాత్రులగుదురు.

---

## సర్. పన్నీరుశెల్వంగారి దురవస్థ.

ఇండియా కౌన్సిలు సభ్యత్వానికి ఎన్నుకోబడ్డ పన్నీరుశెల్వంగారు ఇంపీరియలు ఎర్వేసు వారి విమానంలో బయలుదేరివెళ్లినారు. ట్రోమలో ఆ విమానం సముద్రంలో కూలిపడినది.

వెతుకగా, వెతుకగా, యింతవరకు విమానపు ఒక రెక్క మాత్రం కన్పించినది. మిగతా భాగమంతా నీట మునిగిపోయియుండునని తలంపబడుచున్నది.

పన్నీరుశెల్వంగారు దుర్మరణమునకు పాల్పడిరేమోయని భయపడుచున్నది.

---

# సినిమా పేజీ:

## యుద్ధం

తెల్లవారినది. నగరా మ్రోత నగరం నలుదిక్కులా ప్రతిధ్వనించినది. అశ్వికదళం ఆయత్తమైంది. వీరావేశంతో సేనలు కదలబడి బయలుదేరింది. కారణ మెవ్వరికీ తెలియదు. అంతయు అగమ్యగోచరం. పట్టణవాసులలో కొందరు భయభ్రాంతులై పరుగిడకొచ్చినారు. ప్రతి సైనికుని చేతిలోనూ కరవాలమున్నది. వారివెంట కాల్బలం, కత్తులు, ఈటెలు మొదలగునవి ధరించి నడుచుచున్నది. ఈదండయాత్ర ఎవరిమీదికి? ఎందులకు? యిది ప్రతి వారినినోట వెలువడినది. సైన్యం పోయి పోయి యిచ్చటికి అనతిదూరమున గల సహ్యాద్రికోటను సమీపించినది. కోటను ముట్టడించినది. చూచుచుండగనే కోటలోనున్న సైనికులకు వీరికి ఘోరయుద్ధం సంప్రాప్తించినది. సైనికుల ఆర్తనాదము చెవుల గింగురు పెట్టినది. అశ్వములు అంతమొందుచున్నవి. వీరులు వీరస్వర్గమలంకరించుచున్నారు. అంతయు రక్తపాతము. సైన్యము చెదరిపోవుచున్నది. యింతలో పురుషవేషంతో వున్న ఒక స్త్రీ వ్యక్తి గుర్రముపై నధిరోహించి వీరవాక్యములతో సైన్యమును మరలించినది. మరల ఘోరయుద్ధము. కోటలోని సైనికుల బలము అంతకంతకు రక్తసూచనలు గన్పట్టినవి. కోట తలుపులు విడిపోవుటకు సిద్ధముగానున్నవి. ఇంతలో ఆపురుషధారిణి అశ్వముపై అతివేగముగ పోవుచు క్రిందపడుటకు సిద్ధపడినది. ప్రమాదము జరుగునని అందరూ భయపడినారు. గాని ప్రక్కనబోవుచున్న సైనికుడు పడిపోయినాడు. బలమగు గాయములు తగిలినవి. అందరూ యుద్ధము చాలించి అతనికడకు పరుగిడిపోయినారు. దగ్గరకుపోయి చూడగా అతడు కలియుగభీమ మండపల్లి సత్యనారాయణ అని, ఆయువతి శ్రీమతి పి. కన్నాంబ అని వీరిది మద్రాసు అని చండిక చిత్రం తీస్తూ యుద్ధపు సీనులకొరకు కొల్హాపూరు వచ్చినారనీ, యిది సినిమాయుద్ధమే గాని, నిజమైన యుద్ధంగాదని విచారిస్తే తెలిసింది. యీ సీనులో వేషములువేసిన టి. లలితాదేవి, టి. రాఘవాచార్య, ఆరణి సత్యనారాయణ, మునసుబ్బ సత్యనారాయణ, డి. లక్ష్మయ్యచౌదరి, డి. యల్. నారాయణ, వచ్చినాయు వెంకటసుబ్బరాజు, వి. కొండలరావు మొదలగు వారందరూ అమోఘంగా నటించారు. యుద్ధము చేయుటలో మంచినేర్పు గనపరిచారు. దక్షిణ యిండియాలో యింతవరకెవ్వరూ యిట్టిసీనులు తీసియుండలేదని నిర్ధారణగా చెప్పవచ్చు.

★

## పాణిగ్రహణ మహోత్సవము:

రకరకాల రంగులు, రంగులపూలతో రమణీయకంగా అలంకరింపబడి ఉన్నది మందిరము. ఎటుచూచినా ప్రాచీన భారతీయకళ ఉట్టిపడుతూవుంది. ఒకమూల మంగళవాయిద్యములు... మరొకప్రక్కన మేలి ముసుగులలో మగువలు... అంతటా క్షత్రియవీరులు బారులుతీర్చి కూర్చున్నారు. అందరిదృష్టి ఆ వధూవరుల మీదనే... వరునిదృష్టి వధువుమీదనే... మరి వధువుదృష్టి?...

ప్రభువు పాణిగ్రహణ మహోత్సవాన్ని ప్రజలు... కోలాహలముగా జరుపుమన్నారు. తను కోరుకొన్న, మనసారా ప్రేమించిన పడతి లభించినందుకు ప్రభువు ఆనందతరంగములపై తేలియాడుతూ ఉన్నాడు...

పురోహితులు ఏకధారగా మంత్రపఠనము గావించుచున్నారు. రాజుగారి — అందునా రాజపుత్రుడు... వివాహవైభవము... చూచిఆనందించనివా రెవరుంటారు?

అన్నగారి వివాహం... ఆ భార్యాభర్తలు వివాహ మంటపంపై కూర్చున్నప్పుడు ఉమా చూచిపొందిన సంతోషం ఆమెలోని యవ్వనపు జ్వాలను ప్రజ్వలింపచేసినదా?



నవ్యకళా ఫిలిమ్సువారి 'మీరా బాయి' లోని ఒకదృశ్యము.

తన ప్రియుని... చెంతన ఆలాపేమూర్చొని... అందరి ఆశీర్వచనముల పొంది... సుఖవడగల రోజు ఎప్పుడాఅని... ఆలోచించుచుండె.

కాదు... కావచ్చు... అప్పుదేవికరించినది... ఆనందనోద్యాన వనమునందు ఆమందానందభరితయై ప్రియునిరాకకై, అతనితో ఆ ప్రకృతి రామణీయకతలో మైమరచి సుఖింపగల తరుణం కొరకు ఎదురు చూచుచున్నది. రాణా సోదరి ఉమ. గుజ్జాపూరము లోకప్పో చేరినవి... కొమ్మ, కొమ్మకు తిరిగినవి. కొలనుగట్టునచేరి... ఇతర ప్రపంచాన్నంతా మరచి... నిర్విచారంగా నిర్మల నీలాకాశము క్రింద కాలము గడపుచున్నారు...

"మీరాబాయి"లోని ఈరెండు దృశ్యములను క్రిందటివారం శ్రీ భీమవరపు నరసింహారావుగారి దర్శకత్వమున షూటింగ్ జరిగినది. చిత్రము సగానికిపైగా పూర్తిఅయినది. కళనే ప్రధానముగా పెట్టుకొన్న శ్రీ నరసింహారావుగారు అందులకై అనవసరమైన ఖర్చునుగాని, కాలయాపనగాని కానివ్వక శరవేగంతో చిత్రాన్ని పూర్తి చేస్తున్నారు.

★

## చండిక:

యుద్ధసీనుల కోసం కొల్హాపూరు వెళ్లారు నటీనటగణంతో.

★

## మైరావణ:

పత్రికావిలేఖరులకు, మిత్రులకు మద్రాసు సిటీ టాకీసులో శ్రీ బలుసు సాంబమూర్తిగారి సినిమా చూపబడినపుడు సాంబమూర్తిగారు సినిమా కళను ప్రశంసిస్తూ ఆంధ్రజాతికి, భాషకు వన్నెదెచ్చే చిత్రాలుగా సంగీతం, రాగం ఎక్కువ ఉండరాదని, చిత్రం కేవలం వినోదానికే గాక భావప్రకటనలకు, అభినయానికి తావియ్యాలని కూడ చెప్పారు.

★

## జానకీపిక్చర్స్!

వీరు "చూడామణి" అనే చిత్రాన్ని తీస్తున్నారు. డైరెక్టరు రాజాకాంతో, పి.యస్.ఆర్. పులిపాటి, తదితరులు. స్టూడియో ప్రాగ్జ్యోతి.

★

"మొత్తము ఇండియా అంతటా యేమూల బడితే ఆమూల ప్రదర్శించి డబ్బు రాబట్టడానికి అవకాశంవున్న హిందీ చిత్రములవాళ్ళే లక్ష, లక్షాయేభైవేల రూపాయల ఖర్చుతో చిత్రాలు తీయడానికి భయపడుతూవుంటే, మన తెలుగు డైరెక్టరు మహాశయులు లక్ష, లక్షాపదివేలూ లేకపోతే చిత్రం తీయడానికి వీలులేదని అంటూ సునాయాసంగా లక్షా యాభైవేలు ఖర్చుచేసి "వచ్చిన కవాల" వంటి రొండుకూ కొరగాని చిత్రాలు తయారుచేసి జమట పడకేస్తూవున్నారు చూచారా మనవారి ప్రతిభ.

★ —చిత్రగుప్త.

1939 లో మొత్తం 76 హిందీ చిత్రాలు, ఇవిగాక రాష్ట్రీయభాషల్లో 70 చిత్రాలు తయారు చేయబడ్డాయి. వీటిలో తెలుగువి 15.

★

సి. పుల్లయ్యగారు త్వరలో మద్రాసులో నివాస మేర్పరచుకొని సరస్వతి స్టోర్సువారి తెలుగుచిత్రాలు డైరెక్టు చేస్తారని తెలుస్తున్నది.

★

## రూపవాణి

మద్రాసునుంచి "రూపవాణి" అనే కొత్త తెలుగు సినిమాపక్ష పత్రిక మార్చిలో తొలి సంచిక వెలువడుతుంది. సినిమా విషయాలన్నీ, సమగ్రంగా చర్చించడమే యీపత్రిక పుస్తకమని తెలుస్తూంది. (విలేఖరి)



పశుకామాన్ని కోసే గోపీ మనస్సును పవిత్ర ప్రేమమార్గానికి త్రిప్పడానికి తార తన సర్వశక్తులనూ వినియోగించి చూచింది! కాని ప్రయోజనం?

—'కాలచక్రం'లో తార పాత్రను ధరిస్తున్న ఉమాదేవి.


# రూపవాణి

(తెలుగు సినిమా పక్ష పత్రిక)

తొలిసంచిక మార్చి నెలలో వెలువడుతుంది. సంచిక వెల అణా. ఆంధ్రదేశములోను రంగూను, బర్మాలోను మంచిపలుకుబడిగల మునుకువ ఏజంట్లు రూపవాణిని అమ్మడానికి కావాలి. మంచికమీషను ఉంటుంది. రూపవాణికి ప్రకటనలు, ఫిల్మువ్యాసాలు, విమర్శలు, కథలు, జీవితాలు, ప్రశ్నలు పంపువారు ఫిబ్రవరి 15 తేదీ లోగా పంపిన తొలిసంచికలో ప్రకటించడానికి సాధ్యమౌతుంది. ఏజన్సీలకు, ప్రకటనలకు వగైరా పూర్తి వివరాలకు యిలా వ్రాయండి:

మేనేజరు: రూపవాణి
8-103 తిరుత్తణియూరు హైరోడ్,
చాకలపేట, మద్రాసు.

## శ్రీ వెన్నెలకంటి రాఘవయ్యగారు. ఎం. ఎన్. రాయి గారిని ఎందుకు బలపరిచారు!

### కామ్రేడ్ బాలసుబ్రహ్మణ్యము

రాయిగారు అనంగానే, అమ్మయ్యో చాలా తీవ్రవాది, విప్లవవాది అని అనుకుంటారు ప్రజలు, కాని రాఘవయ్యగారు తెలిసే బలపరుస్తూ ప్రకటన చేశారు, రాయిగారికి మీ వోటునిమ్మని. ప్రకటనలో రాయిగారు అంతర్జాతీయంగా కీర్తిగల వాడనీ, గాంధీ అనుచరుడేనని చెప్పాడు. కాని రాయిగారు గాంధీ అనుచరుడా? కాదు.

గాంధీవాదులు కాంగ్రెసు నాయకత్వం మితవాదుల చేతులలోనే వుండాలంటారు.

తీవ్రవాదులందరూ సంయుక్త నాయకత్వం అనగా అన్ని పార్టీలవారు కలసిన నాయకత్వం కావాలంటారు. కారణం స్వల్ప భేదాలున్నా అందరికీ ప్రధానాశయం స్వరాజ్యం సంపాదించుకోవాలి. కనుక మనలోనున్న భేదాలు పెరగకుండా, వివిధాభిప్రాయముల కేంద్రీకరించి ఒకే సంఘటిత మార్గాన దేశాన్ని నడపాలంటారు. కాని రాయిగారు గాంధీగారి మితవాద నాయకత్వం పోవాలంటారు.

యీలాంటాయన గాంధీవాదా? ముమ్మాటికి కాదు. అలా అయితే తీవ్రవాదులు ఎందుకు రాయిగార్ని బలపర్చలేదు? అనేది ప్రశ్న. యీయన తీవ్రవాదా? కాదు.

1. ప్రస్తుత క్లిష్టపరిస్థితులలో స్వాతంత్ర్య పోరాటం సాగించాల్సిన యీ సమయంలో చీలికలు లేవటం యిష్టంలేదు. గత త్రిపురి గొడవ యింకా ముగియలా. మితవాదు కోరు రాజీ కోర్కెలు కూడా సామ్రాజ్యవాదులు అంగీకరించరు ఇట్టిస్థితిలో ప్రెసిడెంటు మితవాది అయినా ప్రజావత్తిడి తెచ్చి వారిచేత పోరాటం సాగించేటట్లు చెయొచ్చునని.

2. యీయుద్ధం సామ్రాజ్యవాద యుద్ధమని కడపటికి కాంగ్రెసు మితవాద నాయకత్వం కూడా అంగీకరించింది. కాని రాయిగారు మాత్రం అంగీకరించలేదు.

3. యీయుద్ధ ఆశయాలనే ఇండియాకు వర్తింపచేయుమని అయినా కాంగ్రెసు నాయకత్వ బ్రిటిషు గవర్నమెంటును అడిగింది. కాని రాయిగారు యీ సమయంలో ఏదో లాభాలు వచ్చే మిల్లులూ, యంత్రాలు ఏర్పాట్లు చేసుకోవచ్చునంటాడు.

4. పోరా, పోగా ఖద్దరు గ్రామ వ్యతిరేకించి ఖద్దరుగట్టే స్వరాజ్యం రాదు అని అతివాదులలో కలివాదిగా మాట్లాడాడు. కాని యీ మాత్రాన్నే అతివాది అవుతాడా? కాడు. కానేరడు. పై కారణాలవల్ల తీవ్రవాదులు రాయిగారిని బలపర్చలేదు.

కాని తీవ్రవాదం అంటే మాటల్లో కాదు, వుపన్యాసాలు బల్లగుద్ది చెప్పగానే కాదు. మనస్సులో; చేసే పనులలో, వుద్దేశ్యంలో తీవ్రవాదం కనబడాలి.

దీన్నిబట్టిచూస్తే రాయిగారు మితవాదులకన్నా మితవాది అయిపోయాడు అని తెలుస్తుంది. గాంధి వాదులకింటే వెనక్కి పోయాడన్నమాట. కనుకనే రాఘవయ్యగారు రాయిగారిని బలపరుస్తూ ప్రకటన చేశాడు.

ఎన్నికల తదనంతరం "నాకు ఓటిచ్చిన 120 మందే తీవ్రవాదులు" అన్నాడు రాయిగారు. కాని యీ 120 మంది పటేలు, అసదు, రాజేన్ బాబు వగైరాలకన్న మితవాదులు. అందుకు సంబంధితులే శ్రీ రాఘవయ్యగారు.

---

## కొవ్వూరు సభలు.

### మానవసంఘము- నూతన సభ్యతను గూర్చి నేడు బయలుదేరిన చర్చ.

నవ్య మానవసంఘము, అందు మానవుని హక్కులు ఎట్లుండవలెనో సుప్రసిద్ధ విజ్ఞానువులైన వెల్సు పండితుని అధ్యక్షతక్రింద ఒకచర్చ నేడు ప్రారంభించబడినది. ఇందు ప్రపంచ విఖ్యాతపురుషులు అనేకమంది పాల్గొనుచున్నారు. ఈచర్చాంశములను ఎప్పటికప్పుడు ఆంధ్రలోకానికి తెలియపర్చుతూ ఉండడానికేని యుండుటకు ఆంధ్రవిజ్ఞానువుల కానుకను కూడ సమర్పించుటకును ప్రథమ ప్రయత్నము 11-3-40 తేదీని కొవ్వూరులో ఉద్యమించబడును. ఆంధ్రదేశములోని రాజ్యాంగాది శాస్త్రపండితులు విజ్ఞానువులు, ప్రజాసేవాపరాయణులు విచ్చేసియు, తమ ఆశీర్వచనములను యీపవిత్ర ఉద్యమానికి యిప్పించియు, తోడ్పడ కోరుచున్నాము. ఆనాడు యిందునుగూర్చి ఏర్పరచే సంఘములో తాముకూడా సభ్యులుగా నుండుటకు అంగీకారమును తెలుపగోరుచున్నాము.

రె. మందేశ్వరశర్మ.
(రాజ్యాంగ వివేకాది గ్రంథరచయిత)
మ. జగన్నాథరావు L.L B.
పొ. లింగయ్య B A. B. L

★

### ఆంధ్రరాష్ట్ర జమీన్ రైతు సంఘ మీటింగు

11-3-40 సం॥ 11 తేదిని కొవ్వూరులో ఆంధ్రరాష్ట్ర జమీన్ రైతు సంఘ కార్యవర్గ సమావేశమగును.

రె. మందేశ్వరశర్మ,
అధ్యక్షుడు.

★

### కాంగ్రెసు ప్రచారక సభ

ఏలూరు మహాసభా నిబంధనల ప్రకారము 11-3-40 తేదిని రాష్ట్రప్రచారకసభ సమావేశమగును. కాన ఏలూరు సభా నిబంధనల ప్రకారం ప్రతినిధులు విచ్చేయ ప్రార్థితులు.

### ఆంధ్రకాంగ్రెసు ప్రచారకసమితి.

11-3-40 తేదిని యీసమితియొక్క వార్షిక సభ కొవ్వూరులో సమావేశమగును.

రె. మందేశ్వరశర్మ.

★

## దర్శి డివిజన్ సభలు.

### పొట్లపాడు సభ.

పైసభ 1-4-40 తేది శ్రీ కళా వెంకట్రావుగారి అధ్యక్షత జరుగును.

శ్రీ బెజవాడ గోపాలురెడ్డి, బా పి ని డు, కల్లూరి చంద్రమౌళి, శ్రీమతి గంథం అన్నమ్మ రాజా గారలు, నెల్లూరు జిల్లాబోర్డు అధ్యక్ష ఉపాధ్యక్షులు విచ్చేయుదురు.

★

### ముండ్లమూరులో జమీన్ రైతు సభ.

నాల్గవ జమీన్ రైతు మహాసభ 4-4-40 తేది శ్రీ దుగ్గిరాల బలరామకృష్ణయ్యగారి అధ్యక్షతను జరుగును.

ఆచార్య రంగా, శ్రీమతి భారతీదేవి, కందుల ఓబులరెడ్డి, కాట్రగడ్డ నారాయణరావు, కల్లూరు చంద్రమౌళి గారల, నెల్లూరు జిల్లాబోర్డు అధ్యక్ష ఉపాధ్యక్షులు వచ్చెదరు.

నుసుం ముసలారెడ్డి.
వీరపనేని నారయ్య.

---

## గూడూరు చిట్ ఫండు.

### ముగ్గురు మరణం.

గూడూరులో మనుబోలు వెంకటసుబ్బారెడ్డి (పురక్ ఆడంగి) కుటుంబంవారివద్ద పది సంవత్సరాలుగా గ్రామస్థులు చిట్ ఫండు కడుతున్నారు. ఈ మొత్తం సుమారు లక్షలు గ్రామస్థులకు రావాలె. ఇది ఈకుటుంబ కైంకర్యం క్రింద ఖర్చు అయిపోయింది. ప్రజలకు గ్రిడి జాస్తి అయింది. తట్టుకోలేక పెద్ద వెంకటసుబ్బారెడ్డి, అతని భార్య వెంకటసుబ్బమ్మ, కూతురు సీతమ్మ ఈ ముగ్గురు ఫిబ్రవరి 21 తేది గూడూరునుండి వెళ్ళిపోయినారు.

ఈనెల తెలియడంలో 23 తేది ... గిరివద్ద రాయిలో పడి చనిపోయినట్లు తెలుస్తున్నది. వీరి యీఆత్మహత్యకంటే వీరివద్ద డబ్బుగట్టి అరవడున్నావారి దీక్షా వ్యాధియోలకు భగవంతుడు శాంతిని ప్రసాదించుగాక.

—పౌరుడు.

---


## విడుదలకు సిద్ధంగావున్నది.

తెలుగు చిత్ర జగత్తులో నూతన శకారంభము చేయుపట్టి నేటి చిత్రము:
ఉత్కృష్టతగల్గి ఉన్నతమైన స్థాన మాక్రమించుకొన్న చిత్రరాజము:
ప్రతిమానవ హృదయంలోకి ఎంతో చొచ్చుకొనిపోవు భావపూరితమైన చిత్రం.
సినిమా ప్రపంచంలో విజయవంతమైనదని లక్షలకొలది ప్రజలమనస్సులలో చిరకాలం వర్ధిల్లుతుంది.




ప్రొడ్యూసరు: బి. యల్. ఖేంకా. డైరెక్టరు: సి. పుల్లయ్య.

— నటీ నటులు —

భానుమతి, పుష్పవల్లి, శ్రీనివాసరావు,
కామేశ్వరరావు, సుబ్బరావు. తదితరులు.

## విడుదల తేదికై ఎదురు చూడండి.

సోల్ డిస్ట్రిబ్యూటర్లు:—
గుడ్విన్ పిక్చర్సు కార్పొరేషన్, బెంగుళూరు సిటీ.

## ఆంధ్రదేశ ముచ్చట్లు

నెల్లూరు జిల్లా షాహుకార్లు కొందరు కోడెల వ్యాపారంతో కర్నూలు మున్నగు ప్రాంతపు పేద రైతుల రక్తమాంసాల పీల్చివేస్తున్నారు. ఉత్తరాదిన కోడెలు కొనడం ఏమూడు నెలల్లోనో యిబ్బడి ముబ్బడికి అమ్మడం లక్షలాది డబ్బు సంపాదించడం. ఇది చాలా ఏండ్లుగా జరుగుతున్న దోపిడి. షాహుకారులు ఆప్రదేశాలకువెళ్లి అఘోరాలు చూడరు. అంతా సర్దారు, భాగస్తులు, గ్రాసగాండ్లే యీ ఘోరాలు చేస్తుంటారు. ఇది వెంటనే మాన్పించాలంటే కాంగ్రెస సంఘాలు, రైతు సంఘాలు ఏకమై ఈ కోడెల వ్యాపారం సాగే ప్రదేశాల్లో పశువుల సంతలు జరిపించి రైతులకు సలీసుగా కోడెలు దొరికేట్లు చేయడం, కో ఆపరేటివ్ సంఘాలద్వారా రైతులకు పరపతి సంపాదించి పెట్టడం అవసరం. లేకుంటే కాబూలీవారికంటే ఘోరమైన యీ కోడెలవ్యాపారపు దోపిడితో ఆప్రాంతపు రైతు జనం కుంగిపోతారు.

★

చిత్తూరు కాంగ్రెసు జిల్లాబోర్డు ప్రెసిడెంటు యుద్ధకమిటీలో సభ్యులుగా వుండడానికి ప్రకాశంగారి రాష్ట్రకమిటీ వప్పుకున్నట్టేనా?

ఓకణగా జిల్లాబోర్డు వుపాధ్యాయులు మున్నగు వుద్యోగులు యుద్ధఫండుకు సహాయపడుతున్నారని ప్రెసిడెంటుగారి నోటీసుకు తెస్తే అది వద్దంటే డిఫెన్సు ఆక్టుక్రింద నేరమేమోనని భయపడ్డారట కూడ. త్యాగం, ధైర్యం లేని ప్రెసిడెంట్లు కాంగ్రెసు వారసులౌ న్నంత మాత్రాన ఏమి లాభమో చెప్పు ఆంధ్రమాత గారూ!

యిరవైమూడు బోర్డులు పాపి. యెందుకు ఏడవనా?

★

దుగ్గిరాల బలరామకృష్ణయ్య గారిని కృష్ణా జిల్లాబోర్డు ప్రెసిడెంటుగా పెట్టకపోవడం ఆంధ్రదేశానికి తలవంపులు. మిస్టర్ పట్టాభీ! వ్యక్తిద్వేషానలంచేత యువక రాచకీయ చైతన్యాన్ని దహింపజేయడం నీవంటి నాయకుని వుదాత్తచరిత్రకు నాందీశ్లోకంగా వుచ్చరించమంటావా?

---

## అలత్తూరు సభ.

కాళహస్తి తాలూకా అలత్తూరు గ్రామంలో తే 7-3-40 ది సా॥ 4 గం॥లకు రైతుమహాసభ జరిగింది. అధ్యక్షులు ఆర్. వెంకటసుబ్బరావు అడ్వొకేటుగారు. పతాకోత్సవం యల్. సుందరరామయ్యంగారు జరిపిరి. మహాత్మాగాంధిగారిపటమును కర్నూలు రైతునాయకులు కందుల ఓబులరెడ్డిగారు బహిర్గతపరుస్తూ మహాత్ముని నాయకత్వాన్ని, గుణగణాలగూర్చి, ఉపన్యసించిరి. రైతుల ఆర్థికస్థితినిగూర్చి నెల్లూరు వెంకట్రామానాయుడు ఉపన్యసించెను. తక్లీపోటీపరీక్షలలో గెల్చిన స్కూలుపిల్లలకు అధ్యక్షులు బహుమతుల పంచిరి. సభికులను, పంచాయతీ సభ్యులను ఫోటో తీసి[illegible] అధ్యక్షుల ఉపసంహారోపన్యాసంతో సభ విరమింపబడెను. తర్వాత వెంకటరంగం గారు చర్ఖాపరిశ్రమోత్సవం జరిపిరి.

5 జతల ఎడ్లనుగట్టిన బండిలో మహాత్ముని పటాన్ని మరొకబండిలో రాట్నాలను పెట్టి గ్రామమంతా ఉత్సవంజేసిరి.

జిల్లాబోర్డు అధ్యక్షులు, ఉపాధ్యక్షులు రాకపాయినందుకు సభికులు విచారపడిరి. ప్రోగ్రాం వేసినతర్వాత, ప్రకటన అయినతర్వాత, చుట్టుప్రక్కలనుండి చాలామంది ప్రజలు వచ్చిన తర్వాత, అనుకున్న నాయకులు రాలేదంటే ఎంత నిరుత్సాహమో మీరే కనుక్కోండి. అదిగాక ఈ ప్రెసిడెంట్లకు డిన్నరు, టీపార్టీలమీదవుండే మోజు పల్లెటూళ్ల సభలమీద లేదంటే క్షమించాలి.

ఈసభా వ్యవహారంలో ఖద్దరుధారి కాంగ్రెస్ సభిమానియగు ఆ హెడ్‌మాస్టరుయొక్క కృషి అని తెలుసుకొని నేను నిర్ఘాంతపొయ్యాను. నిజంగా ఉపాధ్యాయులంతా యీలా తయారైతే స్వరాజ్యంరాదని ఏ గుడ్డిముండాకొడుకు చెప్తాడు? అందుకనే జిల్లా ఉపాధ్యాయుల సభ నేర్పాటుచేసి వారికి జాతీయప్రబోధం కలిగించాలని నా దృఢాభిప్రాయం. నెల్లూరు జిల్లా ప్రెసిడెంటుగూడా యీ ప్రయత్నం చేస్తున్నాడు.

ఈ గ్రామానికి 3½ మైలు రోడ్డు కావాలని చుట్టుప్రక్క రైతులవాంఛ. ఈ తాలూకాలో రోడ్లప్రయత్నం చాలాతక్కువట. కారణం ఈ తాలూకావారు ప్రెసిడెంట్లుగా రాకపోవడమే నని ప్రజలంటున్నారు. అందుకనే మద్రాసు మేయర్ల నిర్ణయ ఆచారపు ప్రకారమే ఒక్కొక సంవత్సరం ఒక్కొక తాలూకావారు అధ్యక్షులుగా ఉండడం అవసరంగా కనుపడుతున్నది. ఇది అన్నిజిల్లాలలో ఉండేగొడవే గాబట్టి ప్రజలు అన్నిచోట్లగూడా ఆందోళన చేయడం బాగు.

—మానిలేకరి.

---

# ఆదివెలమ మహాసభ.

నెల్లూరు, చిత్తూరు, కడప జిల్లాల ఆదివెలమ సభ 1 తేది ఉదయం 9 గంటలకు కడపజిల్లా రాజంపేట తాలూకా ఈటుకూరు గ్రామంలో జి. రాజేంద్రరావు యం. ఏ గారి అధ్యక్షతక్రింద జరిగింది. సభకు అయిదారు వందలమంది ప్రతినిధులు వచ్చారు. ఆహ్వానసంఘాధ్యక్ష, అధ్యక్షు ఉపన్యాసానంతరం యస్. వి. నాయుడు, గ్రిద్దలూరు చలపతినాయుడు, రామానాయుడు మున్నగువారు ఉపన్యసించిరి. ఆదివెలమ సంఘాన్ని రిజిష్టరు చేయవలసిందని, విద్యానిధి నొకదాన్ని స్థాపించవలసిందని గట్టిగాతీర్మానించుకొన్నారు. కార్యనిర్వాహకవర్గ ఎన్నికలు జరిగినవి. అధ్యక్షులు రాజేంద్రరావు, ప్రధాన కార్యదర్శి చలపతి నాయుడుగార్ల నెన్నుకొనిరి. తక్కినవివరాలు వచ్చే సంచికలో.

—స్వ. విలేకరి.

---

ఎ. ఐ. సి. సి. సభ్యుడు సోమనాథ లాహిరీ అఖిలభారత రైతుసంఘ ఉపాధ్యక్షుడు ముజఫర్ అహమ్మదుగార్లు ఇండియా రక్షణ నిబంధనలు వుల్లఘించినందుకు చెరొక సంవత్సరం కఠినశిక్ష విధించబడెను.

★

ఏలూరునందు మే నెలలో నీటి కరవు ఏర్పడునని ప్రజలు భయపడుచున్నారు.




అఖండమైన 6-వ వారము!

ఆంధ్రలోకము ఆసందాబ్ధిని తేలుతున్నది! చంద్రసేన అమోఘభావప్రకటన! శ్రీరాముని గంభీరోదాత్త నటనాభినయం!! ప్రేక్షకుల హృదయాల్లో కలకాలం కాపురం చేస్తుంది?

కుబేరా వారి

* మైరావణ *

డైరెక్టరు: చిత్రపు నారాయణమూర్తి బి. ఏ.,

2-వ వారి విజయం — రామకృష్ణా టాకీస్ — ఏలూరు.

29—2—40 నుండి వెంకటేశ్వర టాకీసు రాజమండ్రి

" " శ్రీకృష్ణా సినిమా విజయనగరం

1—3—40 నుండి స్టార్ టాకీసు పాలకొల్లు

4—3—40 నుండి మహలక్ష్మి టాకీసు భీమవరం

నెల్లూర్లో ఎప్పుడు విడుదలో ఎదురుచూడండి!

సోల్ డిస్ట్రిబ్యూటరు: కుబేరా పిక్చర్సు లిమిటెడ్, 141 పూనమల్లి హైరోడ్ కీల్‌పాక్, మద్రాసు.

## నెల్లూరు మున్సిపల్ బడ్జెటు.

1939 - 40 రివైజుడు బడ్జెటును 40 - 41 బడ్జెటు అంచనాలను పరిశీలించి నట్లయితే మన మున్సిపల్ కౌన్సిలువారు ఒకపద్ధతి లేకుండా గ్రుడ్డితనంగా ప్రజల కష్టసుఖాలను గమినించకుండా ప్రవర్తిస్తున్నారంటే సత్యదూరం కానేరదు. గ్రుడ్డిచేతివాని రాయిలాగ ఏవిధంచేతనైనా వుండినదంతుకు డబ్బుకర్చుపెట్టడమే ప్రధానాంశముగ పెట్టుకొన్నారు. పరిపాలన సౌష్టవమార్గమున జరుగడానికి కొన్ని సలహాలివ్వమని శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారిని లోగడ కౌనుసిలు మీటింగులో మన ఛేర్మనుగారు కోరగా గోపాలరెడ్డిగారు కొన్ని అమూల్యమగు సలహాలు యిచ్చారు. ప్రతివిషయంలోను స్కీములను నిర్ణయించుకోవ మన్నారు; ప్రజలకు అప్పుడప్పుడు మునిసిపల్ విషయాలు తెలియచెప్ప మండమన్నారు. కాని ఇటువంటి సలహాలు మనవారి చెవికి ఎందుకెక్కుతాయి? విషయమంతా ప్రజలకు తెలిస్తే నవ్విపోరూ!

1939-40 సం॥ రు 21380 ల నిల్వతో ఆరంభమైంది. జనరల్ ఫండ్సులో బడ్జెటు అంచనాలకన్నా రు 10930 లు అధికంగా ఆదాయం తేలింది. డ్రెయినేజి స్కీము కుగాను జనరల్ ఫండునుండి వాటర్ అండ్ డ్రెయినేజి ఫండుకు జమకట్టుటకు రు 8 వేలు మొదట బడ్జెటులో చూపబడివుండింది. డ్రెయినేజిస్కీము విరమించుకొన్నందున యీ రు 8 వేలు జనరల్ ఫండ్సులో మిగిలిపోయింది. ఈ రెండు పద్దులవల్లనే బడ్జెటులో అనుకోని విధంగా రు 18930 లు మిగిలిపోయింది. కాని యింతడబ్బు వుండికూడా పరిపాలన నిర్ణీత పద్ధతులు, స్కీములు లేనందున సంవత్సరాంతమున చూపవలసిన నిల్వ రు 9310 లు మిగల్చలేకపోయినారు. కొత్త బండ్లదొడ్లను పెట్టుటవలన యితరవిధాలఅధికంగా వచ్చినడబ్బంతా గాలికివచ్చి గాలికిపోయిందన్నట్లు డబ్బంతా కర్చుపెట్టేశారు. వర్కింగుబ్యాలన్సు రు 9310 లుకుగాను రు 3880 మాత్రమే మిగల్చ గలిగినారు.

కాపిటల్ వర్క్సుకు బడ్జెటులో రు 5930 లు చూపబడివుండగా రు 20300 లు కర్చుపెట్టారు. కమ్యూనికేషనులక్రింద రు 21440 అధికంగా కర్చుపెట్టారు.

### 1940 - 41

యుద్ధంవలన ఆహారపదార్థాల ధరలువ గైరాలు పెరిగినందున వీలైనన్నివిధాల కర్చులు, తగ్గించుకొని కొత్తపన్నులు విధించకుండుట అవసరమై యుండగా లైటింగుటాక్సు కొత్తగా 1-4-40 నుండి వసూలుచేయ నుండుట విచారకరమగు విషయం. 1939-40 లో కాపిటల్ వర్క్సు క్రింద కర్చుపెట్టబడిన రు 20 వేలు యీ సంవత్సరం మానుకొని దీనికై ఒకస్కీము నిర్ణయించుకొని ధరలు తగ్గువరకును అత్యవసరములకు స్వల్పమొత్తం వినియోగించవచ్చును.

పోయిన సంవత్సరంలో వలెనే డ్రెయినేజి స్కీముకు కట్టవలసిన 8 వేలు, అధిక లాభం 10330 లు యీసారి కూడా కొంచెం హెచ్చు తక్కువగా ఆశించవచ్చును. కాబట్టి కవున్సిలువారు తమ హయాంలోనే నెల్లూరును లండను నగరంలాగా మార్చు తలంపుతో వ్యవహరించక, ప్రజల కష్టాలను కనిపెట్టి, ప్రతి విషయానికి నిర్ణీత ప్రోగ్రాములను నిర్ణయించుకొని, కొత్త పన్ను లేకుండానే బడ్జెటును సరిపెట్టమని వాసలవా.




ప్రేమచే, పాపపంకిలమైన ప్రపంచం, పావనమైనది. మనోభీష్టము లీడేరక నిరాశచే నీరసించి నిర్జీవులైనవారికి ప్రాణప్రదానము జరిగినది. అంధకారమున అల్లాడు ప్రజలకు జ్ఞానజ్యోతి ప్రసాదితమైనది.

అట్టి ప్రేమ ప్రభావ ప్రతిబింబమే మీరాబాయి త్వరలో రానున్నది.

**Producers:**
Navyakala Films Ltd ,
**Sir Desikachari Road,**
***Mylapore, Madras.***

**Distributors:**
Sri Sita Rama Pictures,
**(Proprietor Nagapotha Rao)**
***Gandhi Nagar, Bezwada.***

కంపకదిలిస్తే డొంకంతాకదులుతుందనేవృద్ధ కంలో వివరాలకు పోకుండా రెండుముక్కలు ప్రజలకు తెలిపినాను. ప్రజల ఆందోళన లేనంత కాలం మునిసిపాలిటీ యీవిధంగా ప్రవర్తించడంలో ఆశ్చర్యమేమి?

—రంధ్రాన్వేషి.

### యిబ్బియూనియన్ ఎన్నికలు.

ఈయూనియన్ చాలాకాలంగా ధనికుల చేతిలోపడి నలిగిపోతున్నది రానున్న ఎన్నికలలో యువకులు ప్రవేశించ ప్రయత్నిస్తున్నారు. కాబట్టి ధనికవర్గమువారు అడ్డురాకుండ తమ శాసనలను నిలుపకుండ వుండవలెనని మా ప్రార్థన.

—ఒక యువకుడు.

ఆముదాల వలసలోని అతీజూలు మిల్లులోని కూలీలు ఇతరమిల్లుల కూలీలకిచ్చే కూలి ఇవ్వటం లేదని 2 వారాలనుండి సమ్మె చేయుచున్నారని తెలియుచున్నది.

### ఇది నిజమేనా?

కావలిలో బోర్డు ఎలిమెంటరీ స్కూలు హెడ్‌మాస్టరు సుబ్బయ్య రు 80 లు విలుగల పటాలు చెడిపోయినాయి, రైటాఫ్ చేయమని వ్రాసుకున్నాడట. వైస్ ప్రెసిడెంటు తనికీకి పోగా చెక్కు చెదరకుండా వుండినాయటనే నిజమేనా?

బడిపంతులు పిల్లకాయలచేత తోయించి యేనాదివాడు తోసినట్లు అతనిచేత రు 3-0-0 లకు నోటువ్రాయించినాడట. వైస్ప్రెసిడెంటుగారు అడిగితే పిల్లకాయలూ, ఏనాదివాడూ అందరూ కలసి తోసినారు, ఈడబ్బుతో పిల్లకాయలకు పుస్తకాలు పలకలు కొనిపెట్టాలని అనుకొన్నాను అని పంతులయివాడు యిచ్చాడటనే నిజమేనా?

—రంధ్రాన్వేషి.

### నారపరెడ్డి నారసింహారెడ్డిగారి అస్వస్థత.

ఉదయగిరి తాలూకా, ఉదయగిరి నాగినేని కుంట పిర్కాలు, డిస్ట్రిక్టుబోర్డు, మెంబరు నారపరెడ్డి నారసింహారెడ్డిగారికి, తీవ్రమైన ఒక గొప్ప కురుపులేచి, కొంగచోలు, మిషన్ ఆసుపత్రిలో ఆపరేషన్ చేయబడి చాలా నీరసముగా యుండునట్లు తెలియుచున్నది. పరోపకారపరాయణులగు రెడ్డిగారు త్వరలోనే, ఆరోగ్యవంతులై రాగలందులకు, యీగంటెలవారము భగవంతుని నిత్యము స్మరించుచున్నారము.

### కావలితాలూకా కాంగ్రెసు.

కావలితాలూకా కాంగ్రెసుసంఘ ...
ప్రాథమికసభ్యుల ఎన్నికలుమార్చి ...
తే 22 ది సాయంత్రం 3 ...
గ్రామము ... తాలూకా ...
లయమున జరుగ ...
పోలుకావలి ...

# రైతు లోకం

4-వ పేజీ కొరవ.

## ఆత్మకూరు తాలూకా రైతుమహాసభ తీర్మానాలు.

గత నెల 24 తేదీన జరిగిన ఆత్మకూరు తాలూకా రైతుమహాసభలో క్రింది తీర్మానాలు గావించబడినాయి.

(1) తక్కువ కౌలుపాట్లు రూపు మాపాలి. (2) సివాయి, బంజరుభూములను భూవసతిలేని వ్యవసాయకూలీలకు సహకారపద్ధతిన యివ్వాలి. (3) ప్రతి భారతీయుడు కనీసం చేనేత బట్టనైనా కట్టాలి (4) శ్రోత్రియ, అగ్రహార పద్ధతిని పూర్తిగా రద్దుచేసి యిచటి రైతులను రైత్వారీ రైతుల హక్కులు కలిగించాలి (5) జాయింటు పంచాయితీలను ఒక గ్రామస్థులు విడదీయమని కోరినయెడల వెంటనే ప్రభుత్వంవారు విడదీయాలి (6) జాయింటు పట్టాలను 5 ఏండ్లకొకసారి ప్రభుత్వంవారు తమ కర్చులతో విడదీయాలి. (7) మాగాణివలన వచ్చే ఆదాయాన్ని జనరల్ బడ్జటులో చేర్చక మాగాణి, మురుగు, సౌకర్యముల హెచ్చుదలకొఱకుగా ప్రత్యేకించాలి. (8) అన్ని గ్రామాల్లో పంచాయతీ బోర్డులు ఏర్పాటు చేయాలి. రైతుసంఘాలద్వారా వచ్చే లంచగొండితనం కేసులను వెంటనే విచారించాలి (9) రైతు పండించే వ్యవసాయ ధాన్యములపై అమ్మకపు పన్ను తొలగించాలి. (10) ప్రస్తుత భూమిశిస్తు విధానాన్ని మార్చి యిన్‌కంటాక్సు పద్ధతిన వసూలు చేయాలి. అట్టిసౌకర్యం కలిగించులోగా బీదరైతు లందరిపై యేలాటి భూమిశిస్తు లేకుండా చేయాలి (11) రైతుకూలీలు రైతు కూలీ రాజ్యస్థాపనకై ప్రయత్నించాలి. (12) ఋణనివారణ చట్టం సవరించాలి.

### ఎన్నికలు.

కార్యనిర్వాహకవర్గ ఎన్నికలు జరిగినాయి. అధ్యక్షుడు- డి. రామచంద్రారెడ్డి; ఉపాధ్యక్షుడు- వి. శంకరరెడ్డి; కార్యదర్శి- యం. శంకరయ్య; సభ్యులు- సి. వెంకట్రమణయ్య, ఎ. పెదరమణారెడ్డి; యం. పిచ్చయ్య, జి. సి. కొండయ్య, పి. వెంకటరమణయ్య, ఆర్. మెహిద్దీన్ సాహెబు గారలు.

★

## రాపూరు తా॥ రైతుసంఘ కార్యనిర్వాహకవర్గము.

25-2-40 తేది జరిగిన తాలూకా రైతుమహాసభలో కార్యనిర్వాహవర్గ ఎన్నికలు జరిగెను.

అధ్యక్షుడు:- దేగా రామిరెడ్డి, ఉపాధ్యక్షులు:- మొగళ్లూరు శివయ్య, వల్లూరు వెంకటసుబ్బారెడ్డి, ప్రధాన కార్యదర్శి:- బోయిళ్ల పెంచలు నర్సారెడ్డి, సంయుక్త కార్యదర్శులు:- యల్లశిరివెంకురెడ్డి, కనుపూరు వెంకటరమణారెడ్డి.

సభ్యులు:- నలమోతు నర్సారెడ్డి మువ్వాలనర్సరాజా, అద్దేపల్లి పెంచలురాజు, వాంకేలు వెంకటసుబ్బారెడ్డి, వొమ్మిన సుబ్బరామయ్య, సోడిపల్లి నర్సయ్య, అనుమలశెట్టి సుబ్బరాయుడు, నువ్వుల పెంచలయ్య, కె. వెంకటకృష్ణ ప్రసాద్ పాడెం, పుట్టంరెడ్డి వెంకటకృష్ణారెడ్డి, కలిచేటి సుందరరామిరెడ్డి, చీకవోలు రామచంద్రయ్య, గూడూరు సుబ్బారెడ్డి గారలు.

★

# రైతు-

సీ॥ హెచ్చువడ్డీలకుఁ దెచ్చుసొమ్మును దెచ్చి
తీర్చలేక రయితు దిగులుపడును
దిగులువడినయంత దిక్కేది యనదుమేఁ
దనదుభూమి జాడె దాకటుచెట్టు
దాకట్టిడిన యంత ధాన్యరహితుండయి
తినుటకన్నములేక దిగులుచెందు
దిగులుచెందినయంత దీర్ఘవ్యాధియుఁగూడ
ప్రాప్తమానవుడకుఁ బడక చేరుఁ

ఆ॥ వె॥ వట్టివ్యాధి చెడకు వారియించు నమువుల
ధనికవారు లెంత తగనివారు
ఎట్టిరైతుఁ చెడకు నెట్లుఁ కేయుచునుండె
ధనికవాడసంఙ్ఞ ధరణిజేశ॥

★

## కోవూరు
## రైతు కూలీ సంఘ స్థాపన.

28-2-40 తేదీన కోవూరులో పైసంఘం స్థాపించబడింది. ఉదయం గ్రామోత్సవం జరిగింది. దీనిలో పాల్గొనుటకు నెల్లూరు నుంచి ఇంటి కృష్ణరావు, సుందరరాజారావు, ఇంద్రగంటి గారలు వెళ్లారు. హనుమారెడ్డి కార్యాలయం మీద జాతీయ పతాకం ఎగురవేశారు. సాయంత్రం యం. గోపాలరావుగారి రధ్యక్షతన జరిగిన మీటింగులో ఎన్నికలు జరిగాయి. అధ్యక్షుడు ఎ. కోదండరామిరెడ్డి, కార్యదర్శి- యం. జి. కృష్ణమూర్తి గారలు. తర్వాత ఆల్లూరు రంగయ్య చుండి జగన్నాధంగారలు ప్రస్తుత రాజకీయాల గురించి ఉపన్యసించారు.

## భీమునిపట్నం ఆర్థిక రాజకీయ పాఠశాల.

మే 1 తేది నుండి మే 31 వరకు భీమునిపట్టణమందు పై పాఠశాల, వాలంటీరు శిక్షణ శిబిరం జిల్లారైతుసంఘం. జి. కాం. సో. పార్టీ సంయుక్త యాజమాన్యాన నడుపబడును. బీదవిద్యార్థులు వుచితముగాను; అర్థజీతముతో గాని తీసుకోబడుదురు. రు 10 రుసుముతో భోజనము, వసలగృహము యేర్పాటు చేయబడును. స్త్రీలకు కుటుంబంతో వచ్చేవారికి ప్రత్యేక వసతిగృహాలు యేర్పరుచబడును.

ప్రవేశింప దలచినవారు ఏప్రెలు 15 తేదిలోగా కోన్నలగడ్డ రామలింగయ్య, ఆర్గనైజరు, భీమునిపట్నం, విశాఖపట్నంజిల్లా అడ్రసుకు వ్రాసుకోవలెను.

భీమునిపట్నం సముద్రాని ఆనుకొనివుండే ఒక్క చక్కనిస్థలం. విశాఖపట్నానికి, విజయనగరానికి సమానదూరంలో వుంది.

## దాచూరు కృతఘ్నత.

ఆయనపోయి దాచూరుమీద బడి, ఆయనబోయి మొగళ్లూరుమీద బడి, ఆయనబోయి ఉయ్యాలకాల్వమీదబడి, ఆయనబోయి అత్తితోటమీదబడి, ఆయనబోయి దండువారివీధిమీదబడి, ఆయనబోయి దర్గామిట్టలుమీదబడి, సరిదిద్దుకొని గట్టుమీదెక్కి యీవాడు మీసం దువ్వి వెక్కిరించడం సబబేనా?

మావూర్లో మాలమాదిగ పోలుగాడుండేవాడు, వాడుగూడా యుంటే! ఇంట్లో పనిచేయించుకొనేదిన్నీ వీధిలోకెక్కి వెంకిరించేది. ఔను! కృతఘ్నులను తప్పించడం తప్పుకదూ?

—భల్లూకబొట్లు.


సకలుమందులను చూచి మోసపోకుడు.

40 సంవత్సరములుగా ప్రఖ్యాతి జెందిన దివ్యామృతము




అమృతాంజనము




తామర మందు

సకలవిధములైన చర్మ వ్యాధులను రెండేపూతలతో నిర్మూలము చేయును

రామకృష్ణ ఖాదీభాండారం

★ ట్రంకురోడ్డు- నెల్లూరు. ★

మావద్ద అన్నిరకాల శుద్ధఖద్దరు దొరుకును. సన్నము, జరీపేటు, రాజపాళెం, పొందూరు కనుపూరు, మున్నగు అన్నిరకాలేకాదు ఆర్డరిస్తే కోరినమాదిరి నేయించి గూడా యిస్తాం

రాయవరపు జగన్నాధం,
ప్రొప్రయిటరు.



డోంగ్రేగారి బాలామృతము

బలహీనమైన బిడ్డలకు పుష్టియున్ను బలమున్ను ఆరోగ్యము నిచ్చును.

గుండాల పేరారెడ్డి

చిన్నబజారు - నెల్లూరు.

నమ్మకముగు బంగారు, వెండినగల వర్తకులు.

మీకుకావలసిన నగలు సిద్ధముగా, తయారుచేయబడి యున్నవి.

లేనివి ఆర్డరు యిస్తే వెంటనే చేసియివ్వబడును.

పడిపోయిన కాళ్లు చేతులకు, శుయించిన వాతానికి అమోఘమైనమందు—

※

ఇంతకు మించినది భూలోకంలో లేదు—

★

వారం మందు రు 5 లు

★

బామ్మా కేశవులు,
పశువాళ స్పెషలిస్టు,
సంతపేట, నెల్లూరు.

# బొంబాయిలో బ్రహ్మాండ మగు కార్మికుల సమ్మె.

ఒకలక్ష, ముప్పైవేల మంది పనివార్లు సమ్మె కట్టుట.

స్త్రీ కార్మిక వాలంటీర్ల కార్యదీక్ష.

బొంబాయి నగరంలోనివి 68 మిల్లులు మొత్తం. అందులో 60 మిల్లుల పనివార్లు షుమారు 1,30,000 మంది రాష్ట్ర కార్మికకాంగ్రెసు, గిర్నీ కార్మికసంఘముల ఆదేశానుసారం, మార్చి 4 వ తేది ఉదయం నుండి సమ్మెకట్టును ప్రారంభించినారు.

ఆపోలో మిల్లులయెదుట గత 18 గంటల నుండి 200 మంది స్త్రీలు, ఏకదీక్షగా పికెటింగుచేసి పనివార్లను పోనీయక, మిల్లులను మూయించినారు.

## తగాదా కారణం.

యుద్ధం ప్రారంభంకాగానే వస్తువుల ధరలు పెరిగినవి. అందువల్ల దేశమంతటా జీతాల హెచ్చింపు కోసం ఆందోళన బయలుదేరినది. ఇటీవల అహమ్మదుబాదులో గొప్ప క్లిష్ట పరిస్థితి ఏర్పడినది. మిల్లు యజమానుల మూర్ఖత్వానికి విసుగుచెందిన గాంధీజీ కార్మికులను సమ్మెకట్టుకు సిద్ధం కమ్మని హెచ్చరించినాడు. కాని ఇంతలో యజమానులు కిందుకుదిగివచ్చి, కార్మికనాయకులతో సంప్రతింపులు జరిపి, సమస్యను పరిష్కరించుకొన్నారు.

## బొంబాయి పారిశ్రామికుల మొండితనం.

కాని బొంబాయి పారిశ్రామికులు ఆవిధంగా లొంగి పోదలచుకోలేదు కాబోలు! చాలకాలం నుంచి సంప్రతింపులు కార్మికులమధ్య యజమానుల మధ్య జరుగుతూ వచ్చినవి. రాజీ ప్రయత్నములన్నియూ నిష్ఫలమైనవి.

## జోషీగారి ప్రకటన

సుప్రసిద్ధ కార్మికనాయకుడగు యం. యన్. జోషీగారు సమ్మెకట్టును సమర్థించుచు నొక చక్కని ప్రకటన గావించినారు. అందు వారిట్లు విషయమును స్పష్టీకరించినారు.

"బడ్జెటు ప్రసంగమునందు భారత ప్రభుత్వ ఆర్థిక సభ్యుడే స్పష్టంగా నూటికి నలభైవంతులు ధరలు పెరిగినవని నివేదించినాడు. కార్మికు లిప్పుడడిగేది నూటికి పదిహేనువంతులు హెచ్చింపు కొరకే."

## సమ్మెకు నాయకులు.

ఈ సమ్మెను దిగ్విజయంగా నడిపించుటకై శ్రీయుతులు డాంగే, నింబకరు, రణదివేగార్లు కమిటీగా ఏర్పాటుచేయబడినది.

## గవర్నరుగారి ప్రకటన.

తాత్కాలికంగా యజమానుల ఇష్టప్రకారం నూటికి పదివంతుల హెచ్చింపుకే కార్మికులంగీకరిస్తే, తర్వాత పరిశ్రమ పొందే యుద్ధపు లాభాలయందు భాగం కోసం వారికింకను అవకాశం వుండవచ్చునని బొంబాయి గవర్నరుగారు కార్మికులకు సలహానిచ్చినారు.

---

# ఒక్కదినం సమ్మెయొక్క ఫలితం.

బొంబాయి బట్టల పరిశ్రమలో ఒక్కరోజు పూర్తి సమ్మెకట్టు జరిగితే—

(1) కార్మికులకు 2 లక్షల రూప్యములు జీతం నష్టం.

(2) 45 లక్షల గజముల గుడ్డయొక్క వుత్పత్తి నిలుపుదల అవుతుంది.

ఇదివరకు జరిగిన గొప్ప అఖిల కార్మిక సమ్మెకట్టు ఏకధాటిగా ఆరు మాసముల పాటు నడిచినది. ఇది 12 ఏండ్లనాటిమాట. ఆరోజులలో కమ్యూనిస్టు మీరటు కుట్రకేసు దాఖలు చేసేందుకు గవర్నమెంటుకు ఆస్కారం కల్గజేసినది. 23 గురు కార్మిక నాయకులను అరెస్టుచేసి, ఐదేండ్లు విచారణచేసి, అధికసంఖ్యాకులకు ద్వీపాంతర శిక్ష విధింపబడినది. పిమ్మట అపీలునందు శిక్షలు కొందరికి రద్దుఅయినవి. కొందరు విడుదలైనారు. మరికొందరు 2, 3 ఏండ్లు శిక్షాకాలము చెరయందు గడిపి విముక్తులై వచ్చినారు. విముక్తులైనవారిని, విడుదల పొందిన వారిని కొందరిని తిరిగి విచారణలేని నిర్బంధమందుంచినారు. ఇటీవలిటీవలనే, ఆ నిర్బంధములు తొలగిపోయి కార్మిక నాయకులు స్వేచ్ఛ ననుభవించుచు సంచరించుచున్నారు.

ప్రస్తుతం సమ్మెను నడిపే ముగ్గురు కమ్యూనిస్టు నాయకులలో డాంగే, నింబకరు, మీరటు కుట్రకేసులో నిర్బంధింప బడినవారు. రణదివే గారు బొంబాయిలోనూ, షోలాపురం మొదలు కార్మిక వుద్యమాన్ని చిరకాలంనుండి నడుపుతూ 2, 3 తూర్లు చెరసాల పాలైనవారు.

## 2. అరెస్టులు.

గిర్నీ కార్మికసంఘ వుద్యోగులగు ఫోర్లే, ఖండల్కరుగార్లు 5 వ తారీకున అరెస్టు చేయబడిరి.

---

# వెంకటగిరి తాలూకాలో కిసాన్ యాత్రాదళసంచారం

వెంకటగిరి తాలూకాలో కిసాన్ (రైతు) యాత్రాదళం త్వరలోనే బయలుదేరి దేవులపల్లి, వెంబులూరు, కమ్మపల్లె, మాధవయ్యపాలెం, ఆల్తూరుపాడు, తిర్థంపాడు, పారవోలు మున్నగు గ్రామాల్లో సంచరించుతుంది.

వారు గ్రామాలకు వచ్చినపుడు వారికి ఆతిథ్య సత్కారమిచ్చి ఆదరించ ప్రార్థన

చీర్ల గురునాధం,
జి॥ రై॥ సంఘ సెక్రెటరి.


వెలలు వెండికన్నను చాలాసరసము.

"యుపర్ శిల్వర్" & "శిల్వరైట్"

అను నూతన లోహముతో మన దేశములో తయారుకాబడు, టంబ్లర్లు, తట్టలు, గిన్నెలు, గరిటెలు, స్పూనులు వగైరా పలురకములైన సామానులు మావద్ద విక్రయించబడును. యివి గిల్టుసామానులు కావు. వెండితో సమానముగా వుపయోగపడు గ్యారంటీ సామానులు

సోల్ యేజంట్సు:—

సి. వి. శేషగిరిరావు అండు సన్సు,

సంతపేట, :: :: నెల్లూరు.








## నెల్లూరులో క్రొత్తహోటలు:

స్నానం, మంచి భోజనం, ఎంతమంది వచ్చినా హాయిగా పడుకొనే వసతి, గలదు—

విద్యార్థులకు సరసము, అవసరమైన వసతులు కలుగజేయబడును.

గోకుల విలాస్,
32 దండువారివీధి
నెల్లూరు.

యన్. ఆదిశేషయ్య,
ప్రొప్రయిటరు

బి. శ్రీనివాసులు,
మేనేజరు








### కనుపూరుపల్లె పంచాయతి బోర్డుగారూ!

మీయొక్క గారికింకొక అయ్యగారి తేలు అని పంచినారు రెడ్డిగారి దయవల్ల. యికనైనా బోర్డును మంచి పరిస్థితిలోకి తేల్చుదురని కోరుచుంటున్నాము.

— ఒక వోటరు.

### రాపూరుతాలూకా కాంగ్రెసు.

రాపూరు తాలూకా కాంగ్రెసు ఎన్నికలకు నామినేషన్లు యీనెల 20 తేది లోపుగ పంపుకొనవలెనని, ఎన్నికోద్యోగి వి. వెంకటసుబ్బారెడ్డి వ్రాయుచున్నారు.

---

### సూళూరుపేట ఆసుపత్రి దుస్థితి.

ఆసుపత్రి వార్డుబాయి అస్వస్థుడై ఇంటివద్దనుండుట ఆతని దుస్తులు పిసరంతైనా మార్చలేదు.

ఇక మన్కీ జైన్ సంగతా? అది అందరు ఎరిగిన బహిరంగ రహస్యమే!

ప్రెసిడెంటుగారూ! మామూలు వర్కర్లతో బోర్డు మెంబర్లవలెగాండి!

— పౌరుడు.

---


# ఇదే నెలలో ఆంధ్రదేశమంతటా

## ★ విడుదల ★

— పద్యం —

ఆంధ్ర కిశోర సింహాలు గర్జెలతోడ
రణకేళి నేర్చెడి రచ్చపట్లు
అమృతలా వ్యాలశౌర్య తీవ్రభావాలు
మగ గుండెలకు జొన్పు మగువపాట
తనయమంగులకు దీవెనలిచ్చి దిగ్విజయ
మ్ముల కను వీరమాతలతలంపు
వీరయోధులు విజృంభించి మాగధపాండ్య
రాజ్యముల్ గొన్న వజ్రాలయుగము
కాలచక్ర పరిభ్రమణ్ణా కమ్ముకొన
నేమి ఈ నాడె మరల సృష్టింపగలము
కాంచుమా! అస్వతంత్ర దుఃఖమ్ము బాసి
రాజ్యవిభవమ్ముల ఆంధ్ర సామ్రాజ్యలక్ష్మి.
— తురగా వెంకట్రామయ్యగారు.

★




— తారాగణం —

బండా కనక లింగేశ్వరరావు
నాట్యకళా ప్రపూర్ణ
ముంజులూరి కృష్ణరావు
నెల్లూరు నగరాజారావు
స శే శం
సుబ్బరామిరెడ్డి
లక్ష్మీరాజ్యం
ఉషాదేవి
మోహవతి
ముదలైనవారు.

డైరెక్టర్:
గోపాలరావు:
రామగోపాల్:
కెమెరా:
టి. కె. వెంకటాద్రిమణ్

అసిస్టెంట్సు:
మోహన్
రామిరెడ్డి
ఆర్టు పబ్లిసిటీ:
బి. కోటేశ్వరరావు

*Producers:*

**The Naveena Bharath Pictures Ltd.,**

*Production Director:*
**M. PATTABHI RAMI REDDY Esq.**

*STUDIO*
**Prakjyoti**

*For Bookings:*
**K. RAJAGOPALA REDDY Esq.**
*St'Thome High Road, Mylapore, Madras.*